# కుల, మత కక్షల సాయం మాకు వద్దు

## భారత జాతీయ సేనానాయకుల కోర్కె

"కుల మత కక్షలు (ముస్లింలీగు హిందూమహాసభ వగైరాలు) మా పక్షమున వాదించుటకు మే మెంతమాత్రము అంగీకరించము. మా పక్షమున జాతీయ కాంగ్రెస్ మాత్రమే మా కేసులలో పనిచేయాలని మా అందరి ఆశయం" అని భారత జాతీయసేనలోని ఆఫీసర్లు కోరినారు. భారత జాతీయ సైన్యములోని ముగ్గురి ఆఫీసర్లను ఢిల్లీ 'మిలిటరీకోర్టు'లో నవంబర్ 5 న విచారించెదరు.

భారత జాతీయసేనకు చెందిన వారిని, భారతీయులు ఎన్నుకొను నిష్పాక్షిక న్యాయాధిపవర్గమే విచారింపవలెను అని సిక్కునాయకుడు బాబా ఖరక్‌సింగ్‌గారి ప్రకటన.

### సత్యవతి అంత్యసందేశం.

స్వామి శ్రద్ధానంద మనుమరాలు, ప్రఖ్యాత ఢిల్లీ కాంగ్రెస్ నాయకురాలు, శ్రీమతి సత్యవతీదేవిగారు 38 వ యేట 20 వ రాత్రి 2 గంటలకు పరమపదించారు. భారతదేశములో బ్రిటిష్ సామ్రాజ్యవాదమునకు జరుగు అంత్యక్రియలరోజునే నా శ్రాద్ధకర్మలు జరుపుట సముచితమ"ని అంత్యసందేశమిచ్చిందామె.

### రైల్వేకంపెనీని మోసగించుట

రేపల్లె, [illegible], పిడుగురాళ్ళ, పెద్దకూరపాడు మున్నగు స్టేషన్లలో 'టూ పే' రైల్వే రశీదుల తస్కరించి, అనేక వర్తకులను, వాటి ఆధారంతో, ఎగుమతివ్యాపారం జరుపుచు, 32 వేల రూపాయలవరకు రైల్వేకంపెనీని మోసపుచ్చుటద్వారా నష్టపరచారను నేరముకుగాను, గుంటూరువారు (1) గార్లపాటి రామమూర్తి. (2) గుండు సాంబశివరావు (3) నల్లపాటి నాగేశ్వరరావు (నర్సారావుపేట) (4) లంకా సూర్యనారాయణ, (5) ఇర్రి వెంకట్రావు, (6) మారేపల్లి శ్రీరాములు, (7) దాసరి కులపీరాన్, (8) మహమ్మద్ అన్వరుద్దీన్ అనువారలను సి. ఐ. డీ శాఖవారు అరెస్టుచేశారు. యింకనూ దర్యాప్తుచేస్తున్నారు

* * *

ఆంధ్రమహాసభకు మూడవసారిగా, శ్రీ విజయాగారే అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

### లక్ష్మీకాంతంహత్య - అపీలు.

మద్రాస్ లక్ష్మీకాంతం హత్యకేసులో యావజ్జీవ శిక్షపడ్డ త్యాగరాజభాగవతార్, ఎన్. ఎస్. కృష్ణన్ గార్ల అపీలు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావుగార్లఎదుట విచారణకు వచ్చింది

### పంచాయతీచట్టం

పంచాయతీబోర్డులపై జిల్లాకలెక్టర్ల ఆధిపత్యమును స్థాపించే పంచాయతీచట్టం 1943లో విలదిపోయింది. కాని దాన్నిపుడు మద్రాస్ ప్రభుత్వం పునరుద్ధరించ బూనుకుంది.

కనుచూపుమేరలో ప్రజాప్రభుత్వాల నిర్మాణముండ, యీ అదరా బదరా దర్బారేలనండీ?

### నల్ల చొక్కాలు

ద్రవిడ కళగం పెరియార్‌గారు బ్రాహ్మణేతరుల దైన్యస్థితిని తెల్పుటకై 'నల్లచొక్కాల' పుద్యమం లేవనెత్తుతారట! ప్రజాస్వామిక యుగములో ఇంకా యీ కులమత వివక్షతలా!

### మద్రాస్ ఆంధ్రకాంగ్రెస్

మద్రాస్‌జిల్లా ఆంధ్రకాంగ్రెస్ సంఘమునకు శ్రీ బచ్చు జగన్నాథదాస్‌గారు అధ్యక్షులు, శ్రీ నుదర్ల సూర్యప్రకాశరావుగారు కార్యదర్శి, 41, 42 పూర్వ మూలలో పాల్గొన్నవారిని కార్యవర్గంలోకి తీసుకున్నారు.

### భారత కాంగ్రెస్ ఆఫీసు

అలహాబాద్‌లోని అఖిలభారత కాంగ్రెస్ సంఘ కార్యాలయమును తెరిపించే సౌకర్యము కల్పించుటకు నిరాకరించారు.

### మనదేశంలో డిటెన్యూలు

భారతదేశంలో యింకా 1100 మంది డిటెన్యూలు జైళ్ళలో వున్నారు.

### మన మోటార్

'హిందూస్థాన్ 10' అను స్వదేశీ మోటారు వచ్చేజనవరికి అమ్మకమునకు సిద్ధముగా వుంటుంది. మనకు కావలసిన అన్నిరకములైన బస్సులమిద్ది యంత్రభాగములను 1947 నాటికి యీ దేశంలోనే తయారుచేయగలవు-జె సి బిర్లాగారి ప్రకటన.

### సరిహద్దు విచారణ

ఆంధ్ర-ఉత్కళ సరిహద్దువిషయమై శ్రీ బి. ఎన్. రావుగారు ఇరుపక్షముల వాదములువినటం పూర్తయింది. నవంబర్ మొదటివారంలో రావుగారు స్వయముగ స్థలమును పరీక్షించినమీదట ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పింతురట.

### డాక్టర్లు కావాలి

ఆంధ్ర మెడికల్ కాన్ఫరెన్సు 12 వ సమావేశము అధ్యక్షతవహిస్తూ, యింకా మనదేశానికి నాలుగులక్షలమంది డాక్టర్లు కావలెనన్నారు.

### ఉత్తరవిశాఖ విభజన

పరిపాలనా సౌలభ్యముకొరకు ఉత్తరవిశాఖజిల్లాను రెండుజిల్లాలుగా విభజించారు. కాని క్రొత్తగా ఏర్పడు జిల్లా ముఖ్యస్థానమెక్కడనుండునో యింకా నిర్ణయింకాలేదు. శ్రీకాకుళం ముఖ్యస్థానం గావాలని జిల్లాప్రజలం ఆందోళన: ప్రస్తుతానికి జిల్లా వైద్యాధికారి ఆఫీసుమాత్రం శ్రీకాకుళంలో పెట్టుచున్నారు. జిల్లా కేంద్రంకూడా శ్రీకాకుళమేనని నిర్ణయించి, ప్రజలకోర్కె తీర్చవలెను.

### సైనిక ఆసుపత్రులు

మిలిటరీ ఆసుపత్రులను ప్రజోపయోగమునకై ప్రజల ఆసుపత్రులుగా మార్చాలని నెహ్రూ, బి. సి. రాయిగార్లు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయమై తమ అభిప్రాయమును గోరుచు కేంద్రప్రభుత్వం స్థానికాధికారులకు వ్రాసిందని తెలుస్తున్నది. బి సి. రాయిగారు, అమెరికా మిలిటరీ ఆసుపత్రుల మారకం విషయమై, అమెరికా సైనికోద్యోగులతోను, అమెరికా రాయబార కార్యాలయముతోను ఉత్తరాలు నడుపుచున్నారని తెలుస్తున్నది.

### బొంబాయి పటేల్‌హాల్

సర్దార్ వల్లభభాయిపటేల్ 70 వ జన్మదినోత్సవము సందర్భముగ వారి పేరట సర్దారుహాలు అను పదివేలమంది ప్రేక్షకులు కూర్చుండుటకు వీలుగా ఒక హాలు నిర్మించుటకై బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు ఒక్క వారం రోజులలోనే అనుకున్న 7 లక్షల రూపాయలు వసూలుచేశారు. బహుశః మొన్న అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశమైన గవలియా టాంకు మైదానంలోనే యీ హాలు నిర్మించవచ్చు.

---

వైద్యం

## స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు,
ఆయుర్వేదాచార్య.

స్థూల రంధ్రంబులందుండి స్థూలగతిని
వెలువడు మలంబు, నియమిత వేళలందు;
సూక్ష్మ రంధ్రంబులందుండి సూక్ష్మగతిని
వెలువడుచునుండునది, యెల్లవేళలందు.

పగటికన్న రాత్రి, పరిపూర్ణ విశ్రాంతి
తనరు కాయమునకు, దినమునకును;
గాన, నప్పుడు, జరగు కార్యంబు సర్వమ్ము
గతిని జరుగుచుండు, గాయమందు,

జరగుకార్యంబు చక్కగా జరుగుకతన,
అన్నమునుండి రావలసినంత సార
రాగ, పుటసిద్ధ్య, నిస్సార భాగమైన
మలము, చెరయు, మలమార్గములకు చేరు.

---


# * DIPAVALI *

The picturesque festive occasion is quite near.

The newly wedded couple, the joyous children, the buoyant family and many other happy factors make it lively.

రంగురంగుల
దీపావళి
నవనవలాడెడు
యువదంపతులు
పన్నెవన్నెల
పిల్లకాలగట్టి
అత్తమామల
కడుపుమాపి
బంధుమానవుల
చల్లనిప్రేమతో
బంధాలను
[illegible]
కోరుకుందురు
[illegible]

FINE NEW CLOTHES, CORRECTLY CHOSEN, MAKE IT YET MORE LIVELY.
We anticipate your kind patronage and offer.

**Silks Sarees Upper Clothes and Other Decent Varieties Specially Suited for the Occaion.**

*A visit will satisfy you.*

**THE ELEGANT STORES,**
TRUNK ROAD :: :: :: :: NELLORE

# డిటెన్షన్ విధానము రద్దు కావాలి.

డిటెన్షన్ అమలు వరిపోతవిధానం రద్దుపరచుటకు గాను, నెల్లూరువిద్యార్థి కాంగ్రెసుసంఘము ఆందోళన ప్రారంభించింది. మొన్న 24 తేది సాయంత్రం టౌనుహాలులో సంజీవరెడ్డి అధ్యక్షతన సభచేసి, డిటెన్షన్ విధానమును సమూలముగ నిర్మూలించవలసిందిగా అధికార్లనుకోరారు. ఈవిషయమై అధికార్ల వద్దకు రాయబారంపంపవలెను. అవసరమైతే గ్రౌండు కొంతకు ఒకతీవ్రసంఘాన్ని నియమించారు. సభలో దానిసవిద్యావిధానంలోని డిటెన్షన్ విధానము 'దాని అనర్థ'ములగురించి టి. శ్రీనివాసమూర్తి. హనుమంతరావు. రామిరెడ్డిగారలుపన్యసించారు.

వారివపన్యాసాంలో "విశ్వవిద్యాలయము రూల్సు లో డిటెన్షన్‌పద్ధతి వుండవలెనని యెక్కడాలేదని" ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేట్‌సభ్యులు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారుస్పష్టీకరించినట్లుతెలుపబడింది:

ఇక అట్టితరి డిటెన్షన్‌పద్ధతి అనవసరముగదా:

దానసవిద్యావిధాన నిర్మూలనముకు కంకణంకట్టు కొన్న కాంగ్రెసుపెద్దలు అధికార్లుగవున్న నెల్లూరు కాలేజిలో డిటెన్షన్‌పద్ధతిలేకుండ చేయుదురుగాకయని ఆశించుచున్నాము. ప్రిన్సిపాల్‌గారును, డిటెన్షన్ అనర్థములగమనించి, ఆపద్ధతిని రద్దుచేయవలెనని మాప్రత్యేకనలహా. (మా. వి.)

## వారపు సెలవు

వారానికి ఒకరోజు సెలవియ్యటం చట్టరీత్యా షెప్‌పనివారలకు, షాపుల వారలకు, వ్యాపారసంస్థలవనివారలకు తప్పకవచ్చేదే. తే 1-1-46 నుండి ఈ వారపుసెలవులచట్టం చెన్నపట్నంలో, ఇతర మున్సిపాల్టీగల పట్టణములలో అముఅజరుగునని మద్రాస్‌గవర్నర్‌చేత ప్రకటితమైనది.

ఇదిగాలకు, వర్తకగుమాస్తాలజీతం, పనివేళలు, ఆరనవుపనికి అదనపుజీతం, ప్రావిడెంట్‌ఫండు, జీతంతో సెలవు, మున్నగు సౌకర్యాలు కల్గిం చేయబడం కావలెను, అందుకై నిరంతర ఆందోళన అవసరం.

వర్తకగుమాస్తాలసంఘం,

కె. వి. రమణయ్య, వి. రామమూర్తి,

కార్యదర్శులు,

## వడ్డీలేని అప్పులు

నెల్లూరుజిల్లా వ్యవసాయ ఆఫీసరుగారు, గడచిన రెండునెలలలో రైతువక్కంటికి రు 80 లకు లోపున 2 లక్షల రూపాయిలు పేదరైతులకు వడ్డీలేకుండా అప్పులు యిచ్చినారు. ఈఅప్పులు వడ్డీలేకుండా 2 సంవత్సరములలో తెచ్చుకోవచ్చును. ఈరెండులక్షల రూపాయలు ప్రశస్తమైనవి ఎరువులు,రువులమూలకముగా యివ్వబడినవి. ఈమాదిరిగా 25000 బస్తాల ఎరువులు (అనగా వేరుశనగపిట్టు, ఎముకలపిండి ధాస్వరము మొదలుగాగల) 3000 ఎన్నికైన మోతకోదుకుల వీర్తనారు యిచ్చినారు. ఒక్కొక్క బస్తా ఎరువు పైరుకు వేసినందున కనీసము 2 బస్తాల వడ్లు జాస్తిపండునట. అనగా 25000 బస్తాలు వేసినందున 50,000 బస్తాలవడ్లు ఎక్కువ పండునని అందనా.

మహేంద్రచౌదరీ మెమోరియల్

చెడుగుడు టోర్నమెంట్లు

కృష్ణాజిల్లా గండిగుంట యువజనకాంగ్రెస్‌వారు నవంబర్ 10 నుండి పైపేరున చెడుగుడు పోటీలు జరుపబోతున్నారు. ఆంధ్రరాష్ట్రములోని వారెల్లరు పందెములలో పాల్గొనవచ్చు. టీముకు ప్రవేశరుసుం 7 రూ. దరఖాస్తులు అక్టోబర్ 30 లోగా, (మన్నె శివరావుగారికి కార్యదర్శి, గండిగుంట. వుయ్యూరు పోస్టు.) పంపవలెను.

నెల్లూరు సెషన్సుకోర్టువారు ...... మరణశిక్ష విధించారు. హైకోర్టులో మరణశిక్షను రద్దుచేసి 3 సం॥ కఠినశిక్ష విధించారు.

## ఆచార్య రంగా

శ్రీ రంగాగారు నేటిమధ్యాహ్నం నెల్లూరుకు వచ్చారు. కేంద్ర శాసనసభకు నామినేషన్ దాఖలు చేశారు.



ఈ జీవం రక్షించ-బడితీరాలి...

లివరు వ్యాధి ముదిరిన సమయంలోకూడా పిల్ల ప్రాణాన్ని కాపాడవచ్చును.

తెలియకనో అశ్రద్ధవల్లనోలేక సరియైన చికిత్స లేకనో పిల్ల దుస్థితి తెంపటంతోపాటు లివరుగట్టిపడటం, లివరు ప్రదేశంలోనొప్పి, జ్వరం, పసికర్లు (ఇందు పలచ మూత్రము, కళ్లు, చర్మము పసుపువచ్చగా వుండుట), పొత్తికడుపులో నీరుచేరటం, పొత్తికడుపు పెద్దదికావటం, పొత్తికడుపు నరాలు ఉబ్బటం, కాళ్లచేతులు, ముఖం వాచటం, ఈ మొదలైన లక్షణాలు కలుగుచున్నప్పుడు తెలుసుకొనాలి. ఈ పరిస్థితుల్లోకూడా సరియైన శ్రద్ధతీసుకుని జమ్మివారి లివర్‌క్యూర్ "కాంప్లికేటెడ్" వాడినట్లయితే పిల్ల బాగుపడవచ్చును.



వేలకొలదిపిల్లలను మృత్యువువాతనుంటి రక్షించటానికి జమ్మివారి లివర్‌క్యూర్ 35 సంవత్సరాలుపైగా ప్రఖ్యాతిగడించినది; పసిపిల్లల లివరు & స్ప్లీను వ్యాధులకు ఇదేదివ్యౌషధమని చెప్పటం అతిశయోక్తి కాదు.

జమ్మివారి

లివర్ క్యూర్

తయారుచేయువారు:

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,

మైలాపూరు—మద్రాసు.

బ్రాంచిలు — బొంబాయి — కలకత్తా — లక్నో — ఢిల్లీ — తిరుచిరాపల్లి — బెంగుళూరు — విజయనగరం.

J. 88.

**ENGINES FOR SALE**

ఇంజనుల అమ్మకం

★

| | | |
|---|---|---|
| (i) Lister | 10 H.P. | Cold Starting. మంచి పరిస్థితిలో యున్నవి. |
| (ii) Fowler | 6 H.P. | |

వివరములు నావల్ల తెలుసుకోవచ్చును:

Y. V. Narayana Rao,

నెం 261. బొగతోట, నెల్లూరు.

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులను చేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

## సుబ్బారావుపాలెం

రింతలపాడు కాలువా సుబ్బారావుపాలెం గ్రామ యువకాంగ్రెసుకు సుంకర సత్యనారాయణగారధ్యక్షులుగను, పెంచికల్ల సుబ్బారావుగారు కార్యదర్శిగను యెన్నుకోబడిరి. గద్దె విష్ణుమూర్తిగారు కాంగ్రెసు కార్యక్రమాన్ని గురించి ఉపన్యసించారు.

## ముదివర్తిపాలెం

మిల్లుగుత్త కావాలంటే. పేరుగుత్త గూడ అందుకరుచున్నారు. అట్లయితేనే మిల్లుగుత్త లభ్యమగు. ఇదేమి ధర్మమండీ; మూడు నెలల క్రితం యీ విషయమై అర్జీయిచ్చుకున్నాం. దానిగతి యేమైందో! ఇంతదాగేలదాయా! —బి. వి.

# తగ్గింపు ధరలు

దీపావళి కానుకలకు ప్రత్యేక తగ్గింపు ధరలు

**20-10-45 నుండి ★ 5-11-45 వరకు**

ఎంతో శ్రమపడి క్రొత్త స్టాకును తీసుకవచ్చాము. ఇపుడున్న రకాలు యిదివరకు చూచియుండరు. అంతా కొత్తే అంతా ఆనందమే!! ఒకమారు రండి!!

——శుద్ధ ఖద్దరు స్టోరు——

వినాయక సినిమా యెదుట ... సాదు సుబ్బరాయుడు

# దయలేని కోత.

★

దీపావళికి ధరలు విపరీతంగా తగ్గించాము.

✻

మామిత్రులు, మేలుగోరువారు, అభిమానులకు:

ప్రస్తుతం యిక ఒక పదిరోజులు మాత్రము తగ్గించిన ధరలకు యిత్తుము.

ఎప్పటికీ యిక లభ్యంగాని యీమహావకాశాన్ని ఉపయోగించుకొనండి.

ఈ తగ్గింపంతా మిల్లుగుడ్డలకుగాదు. గమనించండి.

హెడ్‌ఆఫీసు :

364 ఎస్ప్లనేడ్

మద్రాసు.

భారతీమార్టు,

ట్రంకురోడ్డు—నెల్లూరు.

# = కృష్ణాలాల్ కంపెని =

స్టాకు & షేర్ల వర్తకులు

కార్యాలయం:—వైశ్యాపేట - నెల్లూరు

గవర్నమెంటు సెక్యూరిటీలు, బ్యాంకుషేర్లు, కాటన్‌మిల్లు, మొదలయిన షేరు బ్రోకరు వ్యాపారము జరుపబడును. వెంటన వివరములకు వ్రాయండి వ్రాయువారు కావలసిన వివరములను పై ఆఫీసులో కనుగొనుడు.

**Smoke Golden Cigar**

ఎల్లప్పుడు

# గోల్డెన్ చుట్టలు

త్రాగుడు

శ్రేష్ఠమైన ఉత్తరాది పొగాకుతో తయారు చేయబడినవి

ఉత్తమమైనవి : : సువాసనగలవి : : నాణ్యగలవి

తయారువారు: గోల్డెన్ సిగార్ ఫాక్టరీ

శ్రీ వినాయక సినిమా నెల్లూరు

